CAREERINDIA

SET-4

Series &RQPS

प्रश्न–पत्र कोड
Q.P. Code **7**

रोल नं.
Roll No.

परीक्षार्थी प्रश्न–पत्र कोड को उत्तर–पुस्तिका के मुख–पृष्ठ पर अवश्य लिखें ।
Candidates must write the Q.P. Code on the title page of the answer-book.

**नोट**

(I) ఈ ప్రశ్న పత్రంలో అచ్చు వేసిన **15** పుటలు ఉన్నాయో లేదో చూడండి.

(II) **14** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.

(III) విద్యార్థి ప్రశ్న పత్రంలో కుడివైపు ఇచ్చిన కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి.

(IV) **సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్నావళి పత్రంలోని వరుస సంఖ్యను రాయండి.**

(V) ఈ ప్రశ్నావళి పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటాయించడం జరిగింది. ప్రశ్నావళి పత్రాన్ని ఉదయం 10.15 కి ఇవ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్నావళి పత్రాన్ని మాత్రమే చదవాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.

**NOTE**

(I) Please check that this question paper contains **15** printed pages.

(II) Please check that this question paper contains **14** questions.

(III) Q.P. Code given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.

(IV) **Please write down the serial number of the question in the answer-book before attempting it.**

(V) 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the candidates will read the question paper only and will not write any answer on the answer-book during this period.

# తెలుగు

# TELUGU

సమయం : **3** గంటలు — మొత్తం మార్కులు : **80**

Time allowed : **3** hours — Maximum Marks : **80**

www.careerindia.com

CAREERINDIA

## General Instructions :

1. Question paper is divided in **4** Sections.
2. It has **14** questions.
3. Section – A has **2** questions from **1** to **2**.
4. Section – B has **2** questions from **3** to **4**.
5. Section – C has **2** questions from **5** to **6**.
6. Section – D has **8** questions from **7** to **14**.
7. Attempt questions as per specific instructions.
8. Write Question No. in answer book before attempting it.

**సాధారణ సూచనలు :**

1. ప్రశ్నపత్రంలో **4** విభాగాలున్నాయి.
2. ఇందులో **14** ప్రశ్నలున్నాయి.
3. విభాగం – A లో **1** నుండి **2** వరకు మొత్తం **2** ప్రశ్నలున్నాయి.
4. విభాగం – B లో **3** నుండి **4** వరకు మొత్తం **2** ప్రశ్నలున్నాయి.
5. విభాగం – C లో **5** నుండి **6** వరకు మొత్తం **2** ప్రశ్నలున్నాయి.
6. విభాగం – D లో **7** నుండి **14** వరకు మొత్తం **8** ప్రశ్నలున్నాయి.
7. ప్రశ్నలను నిర్దేశిత సూచలను అనుసరించి రాయండి.
8. జవాబు రాయడానికి ముందు ప్రశ్న సంఖ్యను రాయండి.

### విభాగం – A

1. ఈ క్రింది **గద్యాంశములలో ఒకటి** ఎన్నుకొని అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాల్ని గుర్తించండి. **6 × 1 = 6**

(అ) కట్టమంచి రామలింగారెడ్డి గారు (10.2.1880 – 24.2.1951) 'ముసలమ్మ మరణము' కావ్య రచనతో కాల్పనికవాద కవిత్వమును తీర్చిదిద్దినారు. తెలుగు కవిత్వములో ముసలమ్మ మరణము ఒక నూతన మార్గమును ప్రవేశ పెట్టినది. ఒకానొక త్రిలింగ దేశీయునిచే వ్రాయబడి బ్రౌన్ దొరగారిచే ప్రకటింపబడిన 'అనంతపుర చరిత్రము' అను గ్రంథము నుండి ఈ కథను గైకొన్నానని రసాధిక్యమునకై కొన్ని నూతన కల్పనలు చేసినానని రామలింగారెడ్డి గారే స్వయంగా పేర్కొన్నారు. ముసలమ్మ అను ఒక స్త్రీ గ్రామ క్షేమమును కోరి, తన త్యాగముతో ఊరి చెరువుగట్టు తెగి ఊరిని ముంచివేయకుండా ఉంటుందని నమ్మి ఆత్మాహుతి గావించుకొనుట ఈ కావ్యములోని ఇతివృత్తము. ఒక మూఢ విశ్వాసమునకు బలము చేకూర్చుట వలన ఇందలి ఇతివృత్తము ఉదాత్తమైనది కాదని



www.careerindia.com

విమర్శకుల అభిప్రాయము.అచ్చమైన సాంఘిక ఇతివృత్తముతో ఒక స్వతంత్ర కావ్యమును కరుణ రసాత్మకముగా రామలింగారెడ్డిగారు క్రీ.శ. 1869 లో రచించుట కొత్త ప్రయోగమని చెప్పుదురు. కాని ఈకథ మరణాంతముగ జనవ్యవహారంలోనూ శాసన రూపంలోనూ ఉన్నదే. కట్టమంచివారు బుద్ధి పూర్వకముగా కల్పించ లేదు కాబట్టి ఇది కొత్తప్రయోగము కిందికి రాదనే విమర్శ కూడా ఉంది. అయినప్పటికీ అంతవరకు వచ్చిన కవితా సంప్రదాయములను, వర్ణనా విధానములను, కవిసమయములను పూర్తిగా మార్చి ఒక విప్లవమునకు అంకురార్పణ చేసినది. అంతేకాకుండా ఆంగ్ల సాహిత్య ప్రభావమున వెలసిన భావకవిత్వమునకు ఇది మార్గదర్శయై నిలిచినది. కానీ ఇందలి శైలి ప్రబంధ ధోరణికి సన్నిహితమైనది. ఇందలి పద్యములు, పదములు ప్రాచీన కావ్య వాసనలను సమగ్రముగా జీర్ణించుకొన్నట్టివే. కట్టమంచివారు 1936లో 'నవయామిని' రచించారు. ఇది కూడా బిల్హణీయమునకు మార్పులు చేర్పులు చేర్చి రచింపబడినదే. భావ విప్లవమును కాంక్షించిన కట్టమంచివారు భాషావిప్లవమును కోరలేదు. భావకవితాయుగమునకు కట్టమంచివారు ఒక నవ్యమార్గ ప్రవక్త.

కట్టమంచివారు తన 'కవిత్వ తత్త్వవిచారము' ద్వారా ఆధునిక సాహిత్య విమర్శనాపద్ధతికి శ్రీకారము చుట్టినారు. ఆచార్య పింగళి లక్ష్మి కాంతము గారు భావించినట్లు ఇది విమర్శనా మార్గమును బాహిరజగత్తు నుండి అంతర జగత్తునకు గొనిపోయిన ప్రథమాంధ్ర విమర్శనా గ్రంథము. కావ్యములో కథ, కల్పనలు, వర్ణనలు, రసము, ధ్వని, ఔచిత్యము, గుణములు, దోషములు అని వేర్వేరుగా వర్గీకరించి విమర్శించు పద్ధతి సరియైనది కాదని, విమర్శ అనగా గుణదోషముల విచారణ అని మొట్టమొదటిసారిగా కట్టమంచివారు ఈ గ్రంథము ద్వారా తెలియజేశారు. కావ్యము చదివిన తరువాత సహృదయునిలో కలిగిన అనుభూతిని దృష్టియందుంచుకొనియే కావ్యవిమర్శ చేయవలెనని వీరి అభిప్రాయము.

**ప్రశ్నలు :**

(i) 'ముసలమ్మ మరణము' లో ఇతివృత్తము ఉదాత్తమైనది కాదనడానికి కారణం ?

(A) మార్పులు అధికంగా ఉండడం

(B) అనువాదం కావడం

(C) మూఢనమ్మకాలకు బలం చేకూర్చడం

(D) ముసలమ్మ ప్రాణత్యాగం చేయడం

(ii) 'ముసలమ్మ మరణము' లో కట్టమంచివారు కొత్త కల్పనలు ఎందుకు చేశారు ?

(A) పాఠకుల ప్రశంసల కోసం (B) రసపోషణ కోసం

(C) బ్రౌన్ ప్రాముఖ్యత కోసం (D) పైవేవీకావు

(iii) 'కవిత్వ తత్త్వ విచారము' ఏవిధంగా విశిష్టమైంది ?

(A) విమర్శనా మార్గమును బాహిరజగత్తు నుండి అంతర జగత్తునకు గొనిపోవడం

(B) విమర్శ అనగా గుణదోషముల విచారణ అని పేర్కొనడం

(C) భాషా విప్లవమును కాంక్షించడం

(D) (A) మరియు (B)

(iv) కట్టమంచి వారి దృష్టిలో కావ్యవిమర్శకు ప్రధానమైనది ?

(A) పూర్వకవితా సంప్రదాయాలను పాటించడం

(B) ఆధునిక పోకడలను దృష్టిలో పెట్టుకోవడం

(C) సహృదయ పాఠకునిలో కలిగిన అనుభూతి

(D) (A) మరియు (C)

(v) క్రింది వానిలో సరియైన వాక్యం కానిది ఏది ?

(A) కట్టమంచివారు భావ విప్లవమును కాంక్షించారు

(B) బిల్హణీయంలో మార్పులు చేర్పులు చేస్తే నవయామిని అయింది

(C) 'ముసలమ్మ మరణం' అనువాద కావ్యము

(D) 'ముసలమ్మ మరణం' లో పూర్వ కవితా సంప్రదాయాల్ని పాటించలేదు

(vi) క్రింది వానిలో సరియైన వాక్యం ఏది ?

(A) 'కవిత్వ తత్త్వ విచారము' విమర్శనా మార్గమును అంతర జగత్తు నుండి బాహిర జగత్తునకు గొనిపోయిన ప్రథమాంధ్ర విమర్శనా గ్రంథము.

(B) ప్రాచీన కావ్య వాసనలను సమగ్రముగా జీర్ణించుకొన్నట్టి రచన ముసలమ్మ మరణం.

(C) భావకవితాయుగమునకు కట్టమంచివారు ఒక నవ్యమార్గ ప్రవక్త.

(D) (A) మరియు (C).

**OR**

(ఆ) ఒకప్పుడు మనదేశంలో ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. ఎంతోమంది కుటుంబసభ్యులు కలిసి మెలిసి జీవించేవారు. ఒకరి కష్టసుఖాల్ని మరొకరు పంచుకునేవారు. బరువుబాధ్యతల్ని ఇష్టంగా స్వీకరించేవారు. సర్దుబాటుతనం అనివార్యంగా అలవడేది. కాలక్రమంలో చిన్న కుటుంబాలు ఏర్పడ్డాయి. ఆధునిక జీవన విధానంలో వచ్చిన మార్పులవల్ల తల్లిదండ్రులకు వారి పిల్లలకు మధ్య మాత్రమే అనుబంధాలు మిగిలాయి. ఉద్యోగార్థులై దూరప్రాంతాలకు, దేశాంతరాలకు వెళ్ళవలసిన పరిస్థితి అనివార్యమైంది. ఇప్పుడిక తల్లిదండ్రులకు వారి పిల్లలతో కూడా ఎడం ఏర్పడే ప్రమాదం ఏర్పడింది.

అయితే మనసుంటే మార్గముంటుంది అనే ఆర్యోక్తిని గుర్తు తెచ్చుకోవాలి. సొంత లాభం కొంత మానుకొని పొరుగువారికి తోడ్పడవలెననే గురజాడ ఉపదేశాన్ని ఆచరణలో పెట్టాలి. అప్పుడు అందరూ మనకు ఆప్తులు లాగానే కనిపిస్తారు. అనుబంధాలు ఏర్పరుచుకోవాలి. ఉన్న ఆత్మీయతాబంధాలను హృదయంలో భద్రపరుచుకోవాలి. సమాజంలో నెలకొన్న అశాంతికి మానవసంబంధాలు దెబ్బతినడం ఒక ప్రధాన కారణం. అవతలివాడు నీలాంటివాడే అనే ఒక్క భావన చాలు హింసాప్రవృత్తి అంతంకావడానికి. ఎదుటిమనిషి నీకు ఏమీ కాకపోయినా ఎవరికో ఒకరికి పుత్రుడు, మరొకరికి సోదరుడు, ఇంకొకరికి భర్త, వేరొకరికి తండ్రి అని అనిపిస్తే చాలు – హింస పరాజితమౌతుంది. మానవ సంబంధాల దృఢత్వం మీదనే ఏ జాతి అయినా నిర్మింపబడుతుంది, మనగలుగుతుంది.

భార్యాభర్తల మధ్య తల్లిదండ్రుల-పిల్లలమధ్యకూడా ఆర్థిక సూత్రాలే చోటు చేసుకుంటే ఇంక ఆకుటుంబానికి మనశ్శాంతి ఉండదు. వ్యక్తిగతమైన శాంతి సమాజశాంతికి ఎంతో ఆవశ్యకం. భద్రతాభావం కుదురుకోవడానికి మానవ సంబంధాలు దోహదం చేస్తాయి. ఎలాంటి క్లిష్టపరిస్థితులు ఎదురైనా నిలబడగలిగే ఆత్మస్థైర్యం మనిషికి ఉండాలి. నీవు ఒంటరివి కావు, నీకు తోడుగా నిలబడే నీ సోదరుడు, స్నేహితుడు లేదా నీ బంధువు ఉన్నాడు అని చెప్పగలిగిన నాడు హత్యలూ ఉండవు. ఆత్మహత్యలూ ఉండవు.

CAREERINDIA

ప్రశ్నలు :

(i) ఉమ్మడి కుటుంబాల్లో ప్రధానంగా కనిపించేది.

(A) కలిసి మెలిసి జీవించడం (B) కష్ట సుఖాల్ని కలిసి పంచుకోవడం

(C) సర్దుబాటుతనం (D) పైవన్నీ

(ii) తల్లిదండ్రులకు వారి పిల్లలకు మధ్య ఎడం ఏర్పడ్డానికి కారణం

(A) చిన్నకుటుంబాలుగా విడిపోవడం

(B) ఉద్యోగం కోసం దూరప్రాంతాలకు వెళ్ళడం

(C) ఉమ్మడి కుటుంబాలుగా జీవించడం

(D) స్వేచ్ఛ లేకపోవడం

(iii) అందరూ ఆప్తులుగా కనబడాలంటే

(A) సొంతలాభం మానుకొని ఇతరులకు సాయపడాలి

(B) అశాంతికి దూరంగా ఉండాలి

(C) దూరప్రాంతాలకు వలస వెళ్ళాలి

(D) పైవేవీ కావు

(iv) సమాజంలో మానవసంబంధాలు దెబ్బతింటే ఏమవుతుంది ?

(A) సమాజం ప్రగతి చెందుతుంది

(B) అశాంతి పెరుగుతుంది

(C) దేశాంతరాలకు వెళ్ళవలసి ఉంటుంది

(D) ఆర్థిక లాభాలు పెరుగుతాయి

(v) ఏజాతి అయినా మనగలగాలి అంటే

(A) ధనం ఎక్కువ ఉండాలి

(B) గౌరవం బాగుండాలి

(C) పర్యావరణం బాగుండాలి

(D) మానవ సంబంధాలు దృఢంగా ఉండాలి

www.careerindia.com

CAREERINDIA

(vi) కుటుంబ సభ్యుల మధ్య అశాంతికి ఇదీ ఒక కారణం ?

(A) కుటుంబ యజమాని దూరంగా ఉండడం

(B) పరువు ప్రతిష్టలు

(C) ఆర్థిక కారణాలు

(D) మానవ సంబంధాలు దృఢంగా ఉండడం

2. ఈ కింది **గద్యాంశములను** చదివి ఏదైనా **ఒకటి** ఎన్నుకొని అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం గుర్తించండి. **6 × 1 = 6**

(అ) కథ్ అను ధాతువునకు 'సంభాషించుట' 'చెప్పుట' అను అర్థములున్నవి. సంస్కృతములో ఇతివృత్త భేదమును బట్టి 'కథా, ఆఖ్యాయికా, ఖండకథా, పరికథా అను గద్య ప్రబంధ భేదములున్నట్లు కావ్యాదర్శ వ్యాఖ్యాత జీవానంద విద్యాసార భట్టాచార్యులు నుడివారు. ఆనందవర్ధనుడు 'ధ్వన్యాలోకము' లో గద్యకావ్య విభాగములకు చెప్పిన లక్షణములను బట్టి ఉచ్ఛ్వాసాది విభాగములతో మధ్య మధ్య ఇతరుల పద్యములున్న 'బృహత్కథ' వంటి గద్య ప్రబంధమును 'అఖ్యాయిక' అని, అవాంతర విభాగములు లేని 'కథాసరిత్సాగరము' వంటి గద్యప్రబంధమును 'కథ' అని ధర్మార్థ కామాదులలో ఒకదాని నవలంభించి విచిత్ర ప్రకారములతో అనంతముగా వర్ణింపబడు దానిని 'ఉపకథ' అని చెప్పవచ్చును. దండి 'కథ' కును, 'అఖ్యాయిక' కును భేదము లేదని చెప్పినాడు. కల్పిత వృత్తాంతము కలది 'కథ' అనీ, సత్య వృత్తాంతము కలది 'ఆఖ్యాయిక' అనీ శివతత్త్వరత్నాకర కారుడు పేర్కొన్నారు.

అగ్నిపురాణములో పేర్కొన్న లక్షణాల్ని బట్టి కథానిక దీర్ఘముగా సాగిపోకుండ పొందికగా నుండవలెనని, అందు దీర్ఘసమాసములు, వర్ణనలు అవసరము లేదని, పఠితకు సంభ్రమాశ్చర్యాదులు కలిగించు విచిత్ర సంఘటన లుండవలెనని, కథాగర్భములో కరుణ రసోత్పాదకమైన సన్నివేశములుండవలెనని పాఠకు డూహించని అద్భుతమైన మలుపులో కథ ముగించవలెనని తెలియుచున్నది. ఇట్టి లక్షణములతో నొప్పు కథానిక ప్రాచీన సంస్కృత సాహిత్యమందు మృగ్యము. విక్రమార్కచరిత్ర, హితోపదేశము, దశకుమార చరిత్ర మున్నగు కథలలో 'కథానిక' లక్షణములు కొన్ని కానవచ్చుచున్నవి. వాటిని తీర్చిదిద్దిన చక్కని కథానికలగుననవి ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి గారి అభిప్రాయము. నేటి కథానిక ఆంగ్లములోని 'షార్ట్ స్టోరీ' అను పదమునకు సమానార్థకముగా వాడబడుచున్నది. నేటి వ్యవహారములో 'కథ' 'కథానిక' అనునవి పర్యాయపదములుగా వ్యాప్తి యందున్నవి. ఆధునిక కథానిక దాదపు ఒకే కాలములో జర్మనీ, అమెరికా, ఫ్రాన్స్, రష్యా వంటి పాశ్చాత్య దేశములలో ఉద్భవించినది. ఆయా దేశముల కథలలోని వస్తువులోనూ, శిల్పములోను వైవిధ్యమున్నను ప్రపంచ రచయితలందరును కథను జనరంజకమైన సాహిత్య ప్రక్రియగా గుర్చించియున్నారు.



www.careerindia.com

CAREERINDIA

ప్రశ్నలు :

(i) దండి అభిప్రాయములో –

(A) కథకు బృహత్కథకు వ్యత్యాసం లేదు

(B) ఆఖ్యాయికకు ఇతివృత్తానికి తేడా లేదు

(C) కథకు ఆఖ్యాయిక కు భేదం లేదు

(D) కథకు గద్య ప్రబంధానికి భేదం లేదు.

(ii) అగ్ని పురాణంలో పేర్కొన్న లక్షణాల్ని బట్టి –

(A) కథానికలో వర్ణనలకు స్థానం లేదు

(B) దీర్ఘ సమాసాలు అనవసరం

(C) విచిత్ర సంఘటనలతో పాటు వీర, శృంగార రసాల ఆవశ్యకత ఉంది

(D) (A) మరియు (B)

(iii) మృగ్యము అనే మాట ఏ అర్థంలో వాడబడింది ?

(A) సహజము (B) లేపు

(C) అరుదుగా (D) తరచుగా

(iv) శివతత్త్వరత్నాకర కారుడి దృష్టిలో కథకు ఆఖ్యాయిక కు మధ్య అంతరానికి కారణం ?

(A) శిల్పము (B) కరుణ రసం

(C) నిడివి (D) వృత్తాంతము

(v) క్రింది వాక్యాలలో సరియైనది కానిది ఏది ?

(A) విక్రమార్కచరిత్ర, హితోపదేశము, దశకుమార చరిత్ర మున్నగు కథలను తీర్చిదిద్దిన చక్కని కథానిక లవుతాయి.

(B) దేశాన్ని బట్టి కథా వస్తువులోనూ, శిల్పములోను వైవిధ్యముంటుంది.

(C) కథలో పాఠకు డూహించిన మలుపు అభిలషణీయం.

(D) నేటి వ్యవహారంలో కథకు, కథానికకు వ్యత్యాసం లేదు.

www.careerindia.com

(vi) పురుషార్థాలలో ఒకదానిని ఎన్నుకొని చిత్ర ప్రకారములతో అనంతంగా వర్ణింపబడేది ?

(A) కథ (B) ఆఖ్యాయిక

(C) ఉపకథ (D) గద్య ప్రబంధము

**(OR)**

(ఆ) అవసరాల తరువాతి స్థానమే ఆనందానిది అనేది నిర్వివాదాంశం. కళాభ్యాసం, కళాభ్యుదయం, కళానైపుణ్యాన్ని గ్రహించి ఆనందించడం ఈ మూడింటిలో ఏదో ఒకటైనా లేని జీవితంలో వెలితి కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. అది మాధుర్యం లేని పాట, లావణ్యం లేని నాట్యం. ఏపనైనా అందంగా చేస్తే అది కళే. ఆనందానికి కళలకు అవినాభావ సంబంధం ఉంది. సంగీతం, కవిత్వం, చిత్రలేఖనం, శిల్పం, నాట్యం అనేవి లలిత కళలు. కళలకోసమే కళాశాలలు ఏర్పడ్డా అవి శాస్త్రాలను కూడా బోధించాయి. వీటికి సాంకేతిక విద్యలు తోడయ్యాయి. రానురాను కళలను త్రోసివేస్తూ శాస్త్రాలు ప్రముఖ స్థానం ఆక్రమించాయి. భౌతిక సంపదలను సృష్టించడం, సౌకర్యాలను కల్పించడం ఎన్నో శాస్త్రాల ముఖ్య లక్ష్యం అయిపోవడంతో వీటికి పెద్ద పీట వేయవలసివచ్చింది.

'లోకాస్సమస్తాః సుఖినోభవంతు' అన్న ఆదర్శం కానీ ఆధ్యాత్మిక సంపద కానీ, మానవతా విలువలు కానీ వికసించని కొందరు విదేశీయులు వ్యాపార దృష్టితో భారత దేశాన్ని పరిపాలించడంతో అప్పటివరకూ ఉన్న మన కళావైభవం క్షీణదశకు చేరింది. కళమీది మమకారంతో దాన్నే నమ్ముకున్న కొందరు కళాకారులు తమ ఆస్తులు అమ్ముకోవడంతో పాటు పొట్టకూ, బట్టకు కూడా కష్టపడవలసి వచ్చింది. లలిత కళలను ఆదరించే నాథుడే కరువయ్యాడు. కానీ అవి పూర్తిగా నిర్జీవమైపోలేదు. లలిత కళలంటే అందరికీ ఇష్టమైనా, కళానందం మానవ జాతికి సంతృప్తిని, నిండుదనాన్ని ఇచ్చేదైనా, ఆధునిక మానవుడు ఏదో ఒక లలిత కళను నేర్చుకోవడానికిగానీ, చూచి, విని అనుభవించడానికి గానీ, ఆనందించి ప్రశంసించడానికి గానీ సమయాన్ని కేటాయించలేకపోతున్నాడు. మానవుడు మానవ యంత్రమౌతున్నాడు. శాస్త్ర సంబంధ మేధస్సు సంపాదించి పైదేశాలకు వెళ్ళి అధిక ధనం సంపాదిస్తే అధికంగా సుఖపడవచ్చునన్న దురభిప్రాయం రాబోయేతరం నరనరాల్లోకి ఎక్కిపోయింది. ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేయదుకదా ! 'యథా వృద్ధా తథా బాలః'

CAREERINDIA

ప్రశ్నలు :

(i) మనదేశాన్ని పరిపాలించిన పరదేశస్థులకున్నది ఏమిటి ?

(A) మానవతావిలువలు

(B) ఆధ్యాత్మిక దృష్టి

(C) ప్రజలందరూ సుఖంగా ఉండాలన్న ఆదర్శం

(D) వ్యాపారదృష్టి

(ii) శాస్త్రాల ముఖ్య లక్షణం ఏమిటి ?

(A) భౌతిక సంపద (B) సౌకర్యాల కల్పన

(C) (A) మరియు (B) (D) పైవేవీ కావు

(iii) సంతృప్తిని, నిండుదనాన్ని అందించేవి

(A) వ్యాపారాలు (B) సౌకర్యాలు

(C) కళలు (D) శాస్త్రాలు

(iv) వేటిమధ్య అవినాభావ సంబంధం ఉంది ?

(A) ఆనందం – వ్యాపారం (B) ఆనందం – కళలు

(C) కళాశాలలు – వ్యాపారం (D) విదేశీయులు – మానవతా విలువలు

(v) ఆధునిక మానవుడిలో ఉన్న అవగాహనా లోపం ఏమిటి ?

(A) జీవితానికి ఏది సంతృప్తిని, నిండుదనాన్ని కలిగిస్తుందో గుర్తించలేకపోవడం

(B) ధనార్జన వ్యామోహంలో పడిపోవడం

(C) కళల ప్రాముఖ్యతను గుర్తించలేకపోవడం

(D) పైవన్నీ

(vi) అవినాభావ సంబంధం అంటే –

(A) గాఢమైనది (B) ఏకం చేసేది

(C) విడదీయరానిది (D) పైవన్నీ

www.careerindia.com

CAREERINDIA

## విభాగం – B

3. ఛందస్సు – క్రింది ప్రశ్నలలో **ఆరింటికి** సమాధానం రాయండి. ప్రతి ప్రశ్నకు ఇచ్చిన నాలుగు జవాబుల్లో సరియైనది ఎన్నుకొని రాయండి. **6 × 1 = 6**

(i) క్రింది వానిలో పునరావృత్తి లేని గణాలున్న ఛందస్సు ఏది ?

(A) ఉత్పలమాల (B) చంపకమాల

(C) శార్దూలము (D) మత్తేభము

(ii) క్రింది వానిలో ఏది ఇంద్రగణం కాదు ?

(A) UII (B) IIII

(C) UIU (D) UUU

(iii) మూడు సూర్య గణాలు రెండు ఇంద్రగణాలు ఐదు సూర్యగణాలు వరుసగా వచ్చే పద్యఛందస్సు ఏది ?

(A) చంపకమాల (B) శార్దూలము

(C) ఆటవెలది (D) తేటగీతి

(iv) క్రిందివానిలో ప్రాసనియమం లేని ఛందస్సు ఏది ?

(A) చంపకమాల (B) మత్తేభము

(C) ఆటవెలది (D) పైవేవీ కావు

(v) క్రింది పాదంలో వరుసగా ఏ గణాలు వస్తాయి ?

మెత్తపైయున్న అరటాకు మీద గాక

(A) గల, గల, త, ర, స (B) ర, త, న, గల, గల

(C) గల, త, సల, గల, గల (D) మ, ర, సల, గల, గల

(vi) క్రింది పాదములోని ఛందస్సు ఏది ?

ఇనసమతేజ మీరు సెలవిచ్చిన పీఠము హేమరత్న సం

(A) చంపకమాల (B) శార్దూలము

(C) ఉత్పలమాల (D) మత్తేభము

(vii) శార్దూల పద్యంలో యతి స్థానం

(A) పదవ అక్షరం (B) పదకొండవ అక్షరం

(C) పన్నెండవ అక్షరం (D) పదమూడవ అక్షరం

www.careerindia.com

4. అలంకారాలు – క్రింది ప్రశ్నలలో **ఆరింటికి** సమాధానం రాయండి. ప్రతి ప్రశ్నకు ఇచ్చిన **నాలుగు** జవాబుల్లో సరియైనది ఎన్నుకొని రాయండి. **6 × 1 = 6**

(i) రూపకాలంకార లక్షణం

(A) ఉపమేయ ఉపమానములకు పోలిక చెప్పడం

(B) ఉపమేయ ఉపమానములకు అభేదం చెప్పడం

(C) ఉపమేయాన్ని ఉపమానంగా ఊహించడం

(D) ఉపమానాన్ని పెద్దది చేసి చెప్పడం

(ii) శివాజీ కళ్యాణి దుర్గాన్ని జయించాడు. సాహస వీరులకు సాధ్యం కానిది లేదు కదా ! – ఇందలి అలంకారం

(A) అతిశయోక్తి (B) ఉత్ప్రేక్షాలంకారం

(C) ఉపమాలంకారం (D) అర్థాంతరన్యాసాలంకారం

(iii) మా పొలంలో బంగారం పండింది. – ఇందలి అలంకారం

(A) అర్థాంతరన్యాసాలంకారం (B) ఉపమాలంకారం

(C) రూపకాలంకారం (D) అతిశయోక్తి

(iv) ఉపమేయ ఉపమానములకు గల సాదృశ్యాన్ని మనోహరంగా వర్ణిస్తే అది

(A) రూపకాలంకారం (B) ఉపమాలంకారం

(C) శ్లేషాలంకారం (D) అతిశయోక్తి

(v) ఊహ ప్రధానంగా గల అలంకారం ?

(A) అర్థాంతరన్యాసాలంకారం (B) ఉత్ప్రేక్షాలంకారం

(C) రూపకాలంకారం (D) ఉపమాలంకారం

(vi) రాజు కువలయానందకరుడు – ఇందలి అలంకారం ?

(A) రూపకాలంకారం (B) శ్లేషాలంకారం (C) అతిశయోక్తి (D) ఉత్ప్రేక్షాలంకారం

(vii) సమాన ధర్మం అంటే ?

(A) ఉపమావాచకంలోనూ ఉపమేయంలోనూ సమానంగా కనిపించే గుణం.

(B) ఉపమేయంలోనూ ఉపమానంలోనూ సమానంగా కనిపించే గుణం లేదా ధర్మం.

(C) ఉపమేయానికి ఉపమావాచకానికి గల సంబంధం తెలిపే ధర్మం.

(D) పైవేవీ కావు.

CAREERINDIA

విభాగం – C

5. ఈ క్రింది ఆంగ్ల గద్యాంశాన్ని తెలుగు లోనికి అనువదించండి. **1 × 5 = 5**

It is the sense of duty and tolerance that gives meaning to rights. Rights have their existence on the principle of live and let live. For example, my right to speech and expression involves my duty to allow others to enjoy the same freedom of speech and expression. Rights and duties are inextricably interlinked and interdependent. A perfect balance is to be maintained between the two. Whenever there is imbalance, there is chaos. A sense of tolerance, propriety and adjustment is a must for enjoyment of rights and freedoms.

6. ఈ క్రింది వానిలో ఏదైనా **ఒక విషయాన్ని** గురించి **రెండువందల** పదాల్లో వ్యాసం రాయండి. **1 × 6 = 6**

(i) మన న్యాయవ్యవస్థ – సమస్యలు – పరిష్కారాలు

(ii) చంద్రయాన్ – 3

(iii) మూఢనమ్మకాలు – నిర్మూలనా మార్గాలు

(iv) నిరుద్యోగ సమస్య

విభాగం – D

7. కింది ప్రశ్నలలో **రెండింటికి** సమాధానాలు రాయండి. **2 × 5 = 10**

(i) పూర్వపు తెలుగువారి ఆటలను గురించి విశదపరచండి.

(ii) వేమన పద్యాల్లోని హాస్యాన్ని పేర్కొనండి.

(iii) తెలుగులో వచ్చిన జాతీయోద్యమ కవిత్వాన్ని వివరించండి.

(iv) కత్తిసాము, గుర్రపుస్వారి

8. క్రింది వానిలో **ఒక దానికి** అర్థ సందర్భాన్ని రాయండి. **1 × 4 = 4**

(i) ఉగ్రకోపి నేను నోపుదు శపియింప

(ii) ఐశ్వర్యవంతులెట్లో తమ యిండ్లకు భార్యలను, కోడండ్రను తెచ్చుకొనుచుండిరి

(iii) పితుకు చున్నారు మూతులు బిగియగట్టి

www.careerindia.com

CAREERINDIA

9. క్రింది వానిలో **ఒక పద్యానికి** ప్రతిపదార్థ, తాత్పర్యాలను రాయండి ? **1 × 6 = 6**

(i) విపరీత ప్రతిభాష లేమిటికి నుర్వీనాథ ! యీ పుత్త్ర గా

త్ర పరిష్వంగ సుఖంబు సేకొనుము ముక్తాహార కర్పూర సాం

ద్ర పరాగ ప్రసరంబుఁ జందనముఁ జంద్రజ్యోత్స్నయుం బుత్త్ర గా

త్ర పరిష్వంగమునట్లు జీవులకు హృద్యంబే కడున్ శీతమే

(ii) రాముని డాఁగురించి నిను రావణు డెత్తుక వచ్చు వేళ, నీ

హేమ విభూషణావళుల నేర్పడ బుశ్య మహాద్రివైచినన్

మేమవి తీసి దాఁచితిమి, మీపతి యచ్చటి కేఁగుదేరఁగాఁ

దామరసాప్త నందనుఁడు తానవి సూపినఁజూచి మెచ్చుచున్

10. కింది వానిలో **ఒక ప్రశ్నకు** ఇరవై వాక్యాలతో సమాధానం రాయండి. **1 × 5 = 5**

(i) కవి కలేకూరి ప్రసాద్ వర్ణించిన స్త్రీల దుస్థితి, ఆశించిన చైతన్యం ఏమిటి ?

(ii) సమాజంలో వచ్చిన మార్పుల పట్ల కవి అద్దేపల్లికి కలిగిన ఆవేదన వివరించండి.

(iii) శ్రీరాముని వీరత్వాన్ని తెల్పండి.

11. కింది వానిలో **ఒక దానికి** అర్థ సందర్భాన్ని రాయండి. **1 × 4 = 4**

(i) పిశాచగణాల ఆనందానికి

మారణహోమం జరుగుతున్నది

(ii) దుర్మతి కిహముం బరముఁ గలదె మతిఁ బరికింపన్

(iii) తెలుగు పాటల ఊపిరి తొక్కుతున్న వ్యాపార విద్యాలయాలు.

www.careerindia.com

CAREERINDIA

12. క్రింది వానిలో **ఒక ప్రశ్నకు** సమగ్రంగా సమాధానం రాయండి. **1 × 6 = 6**

(i) గవేషణ నాటికలో మరణించిన వ్యక్తి ఆత్మక్షోభను వివరించండి.

(ii) తెరిచిన కళ్ళు నాటికలో డాక్టరు కళ్ళను సత్యం తెరిపించిన విధం విశదపరచండి.

13. క్రింది వానిలో **ఒక ప్రశ్నకు** ఇరవై వాక్యాలలో సమాధానం రాయండి. **1 × 6 = 6**

(i) శతక లక్షణాల్ని తెలిపి ఏదైనా ఒక నీతి శతకాన్ని పరిచయం చేయండి.

(ii) నవల ను నిర్వచించి దాని స్వరూప స్వభావాల్ని పేర్కొనండి.

14. కింది వాటిలో **ఒక ప్రశ్నకు** సమాధానం రాయండి. **1 × 4 = 4**

(i) అల్లసాని వారి రచనా వైశిష్ట్యాన్ని క్లుప్తంగా వివరించండి.

(ii) తెనాలి రామలింగ కవిని పరిచయం చేయండి.

(iii) విశ్వనాథ వారి సాహితీ వైభవాన్ని పేర్కొనండి.

---

www.careerindia.com

www.careerindia.com